నాణ్యమైన భోజనం అందించాలి



పాఠశాలలో భోజనం పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ

కెరమెరి, నవంబర్ 20 : ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జడ్పీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. మోడి ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. రికార్డులు, భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల సిబ్బంది విద్యార్థుల చదువుతో పాటు, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. అనంతరం ధనోర గ్రామంలో సమగ్ర సర్వేను పరిశీలించారు. ఎంపీడీవో అమ్జద్ పాషా, పాఠశాల, సర్వే సిబ్బంది, కార్యదర్శులు ఉన్నారు.

స్టాఫ్ అలవెన్సులు సవరించాలి

మాట్లాడుతున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు

రెబ్బెన, నవంబర్ 20 : సింగరేణిలో టెక్నికల్ ఏ గ్రేడ్ మైనింగ్, టెక్నికల్, ఇతర డిపార్టుమెంట్లలో పని చేస్తున్న సూపర్‌వైజర్ల ప్రత్యేక అలవెన్సు (ట్రాన్స్‌స్పోర్ట్, బంగ్లా అప్‌కేప్, చార్జి, తదితర)లను వెంటనే పెంచి చెల్లించాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గోలేటిలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి మారిన వెంకటేశ్, కేంద్ర కమిటీ సభ్యులు మాంతు సమ్మయ్య తదితరులు ఉన్నారు.

జీపీల్లో డీపీవో తనిఖీ

మందమర్రి రూరల్, నవంబర్ 20 : మండలంలోని సారంగపల్లి, బొక్కలగుట్ట గ్రామపంచాయతీ కార్యాలయాలను బుధవారం డీపీవో వెంకటేశ్వర్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, నర్సరీలు ఇతర అంశాలపై కార్యదర్శులతో చర్చించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం సర్వే తీరును పరిశీలించారు. ఎంపీవో అక్తర్, పంచాయతీ కార్యదర్శులు సవ్య, విద్యలత, ప్రత్యేకాధికారులున్నారు.

గౌ॥ అడిషనల్ ఏజెంట్ టు ద గవర్నమెంట్ అండ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ITDA ఊట్నూర్.
కేసు నెం. A4/LTR/78/2018
బెజ్జపి
సిరిమళ్ల వెంకటేశం వర్సెస్ తోట మల్లేష్ మరియు మనుబోతుల లింగయ్య అండ్ అదర్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ITDA ఊట్నూర్ కోర్టులో A4/LTR/78/2018 కేసు నెంబర్ ద్వారా సిరిమల్ల వెంకటేశం వేసిన అప్పీల్ పిటిషన్ విచారణ సందర్భంగా R-2 మనుబోతుల లింగయ్య తం: పోచయ్య గ్రా॥అంకుషాపూర్, మం॥ జైపూర్, జి॥ మంచిర్యాల గారు తేది:16.12.2020 రోజున వారు పరమపదించినారు. అతనికి సంబంధించిన వారసులు ఎవరైనా ఉన్నచో తేది:05-12-2024 రోజున గౌ॥ ITDA PO, ఊట్నూర్ గారి కోర్టు నందు ఉ॥ 10-00 గం॥లకు వ్యక్తిగతంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు కాగలరని కోర్టు ఆదేశానుసారం తెలియ జేయుచున్నాము.
Sd/- K.SURENDER REDDY
High Court Advocate
C.C.No. 17367, Hyderabad. Cell:9701983235

దరఖాస్తుల ఆహ్వానం

సిర్పూర్(యూ), నవంబర్ 20 : తెలంగాణ ఆదర్శ పాఠశాలలో హవర్లీ బేసిక్ టీచర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజిక్స్, కెమెస్ట్రీలో ఒక్కో పీజీటీ అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొనారు. వీటి కోసం అర్హులైన అభ్యర్థులు 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 20 : అనంతమైన విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలో 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయాల్లో ప్రాచీన చరిత్ర, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు, దేశాభివృద్ధికి అలుపెరగని కృషిచేసిన మహానుభావుల చరిత్రకు సంబంధించిన, ప్రపంచాన్ని నడిపిస్తున్న సైన్స్‌కు సంబంధించిన, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమయ్యే అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఇటీవల జరిగిన పోలీసు శాఖ, డీఎస్సీ, గ్రూప్-4లో దాదాపు 20 మంది ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు, యువత భవిష్యత్‌కు అవసరమైన సలహాలు, సూచనల కోసం వారంలో గంట కేటాయించనున్నట్లు తెలిపారు. అనంతరం వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్, పుస్తకాల ప్రదర్శన, వ్యాస రచన, కవి సమ్మేళనం, పాటల పోటీలు, రంగోలి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి సరిత, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, జిల్లా పరీక్షల అధికారి ఉదయ్ బాబు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, గ్రంథాలయ అధికారులు సదానందం, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

మంచిర్యాల గ్రంథాలయంలో..

నస్పూర్, నవంబర్ 20 : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సెక్టోరల్ అధికారి సత్యనారాయణమూర్తి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, గ్రంథాలయ అధికారి మురళీతో కలిసి జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ హాజరయ్యారు. అనంతరం వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. నిర్వహకులు సాగర్, అధికారులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, నవంబర్ 4 : గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ శ్రీదేవీ బహుమతులు అందించారు. గ్రంథాలయ అధ్యాపకుడు దత్తాత్రేయ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహ, అధ్యాపకులు జనార్దన్, శారద, వెంకటేశ్వర్లు, రోస్ మేరీ, కృష్ణవేణి, దేవేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ మండలం చింతగూడ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎంఈవో ప్రభాకర్ మోడల్ గ్రంథాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు మహెబూబ్, హెచ్ఎం స్వప్న, ఉపాధ్యాయులు వనజ, శిరీష, రిసోర్స్ పర్సన్ మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 20 : వివిధ రకాల భూ సమస్యలపై ధరణి పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి ధరణి ధృవపత్రాలు, కల్యాణలక్ష్మిపై తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4 అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన

గ్రూప్-4 ద్వారా రెవెన్యూ శాఖలో ఎంపికైన అభ్యర్థుల ధృవపత్రాలను పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. 2022లో నిర్వహించిన గ్రూప్-4 పరీక్షకు సంబంధించి ఇటీవల విడుదలైన ఫలితాల్లో 39 మంది అభ్యర్థులు రెవెన్యూ శాఖలో ఎంపికైనట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో వారి ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమానికి కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్‌తో కలిసి హాజరయ్యారు. కలెక్టరేట్ ఏవో మధూకర్, సిబ్బంది అభ్యర్థులు పాల్గొన్నారు.

సైకాలజిస్టు జిల్లా అసోసియేషన్ ఎన్నిక

మంచిర్యాల అర్బన్, నవంబర్ 20 : సైకాలజిస్టు అసోసియేషన్ మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణరావు అధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రంగు వేణుకుమార్, కార్యదర్శిగా సుమన చైతన్య, వైస్ ప్రెసిడెంట్లుగా మొగిలి, రజిత, ట్రెజరర్‌గా సమ్మయ్య, జాయింట్ సెక్రటరీగా శ్రీకాంత్, సృజన మహన్, కమిటీ మెంబర్లుగా కిరణ్‌కుమార్, నాగరాజు, ప్రశాంతి, కవిత, సలహాదారులుగా పద్మచరణ్, గుండేటి యోగేశ్వర్, ఉదారి చంద్రమోహన్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైనవారికి శుభాకాంక్షలు తెలిపారు. పూర్వ అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ పోకల వెంకటేశ్వర్లు, చెబుకు శశికిరణ్ పాల్గొన్నారు.

జాబితా ప్రదర్శన

నస్పూర్, నవంబర్ 20 : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు-2023లో నిర్వహించిన రాత పరీక్షలో ఎంపికైన వారి తాత్కాలిక జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు డీఈవో ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 22న ఉదయం 10:30 గంటలకు జిల్లా కేంద్రంలోని సైన్స్ కేంద్రంలో నిజ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 20 : నేటి బాలలే రేపటి పౌరులుగా ఉండాలని మంచిర్యాల జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి అర్చితా మారం రెండ్డి అన్నారు. మంచిర్యాల జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. సుప్రీం కోర్టు ఆదేశానుసారం అక్టోబర్ 21 నుంచి నవంబర్ 20వ తేదీ వరకు బాల కార్మికుల నిర్మూళన, పునరావాస అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. బాలల చట్టాల గురించి వివరించారు. లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టాటా ఏస్ వాహనంలో మంటలు

జైపూర్, నవంబర్ 20 : మండలంలోని ఇందారం క్రాస్ రోడ్డు సమీపంలో మంచిర్యాల-చెన్నూర్ జాతీయరహదారిపై బుధవారం ఓ టాటా ఏస్ వాహనంలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి పూర్తగా దగ్ధమైంది. తెలిసిన వివరాల ప్రకారం.. మంచిర్యాల నుంచి నలుగురు ప్రయాణికులతో చెన్నూర్ వెళ్తుండగా, ప్రమాదం సంభవించింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి, ప్రయాణికులను దింపాడు. అనంతరం వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపాడు. మంటలు ఎక్కువై వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఎవరికీ ఏమీ కాకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

జాతీయ పతాకంతో ర్యాలీ

బెల్లంపల్లి, నవంబర్ 20 : జనహితసేవా సమితి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ సహకారంతో పట్టణంలో నిర్వహిస్తున్న నిత్య జనగణమన జాతీయ గీతాలాపన కార్యక్రమం బుధవారంతో 300 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని బజార్ ఏరియా జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు వంద మీటర్ల జాతీయ పతాకంతో ర్యాలీ తీశారు. పాఠశాల నుంచి కాంటా చౌరస్తా వరకు ర్యాలీ సాగింది. సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీశ్, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

బెల్లంపల్లి, నవంబర్ 20 : కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించిన ఐదోజాతీయ స్థాయి ఓపెన్ టూ ఆల్ స్టైల్ కరాటే పోటీల్లో సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల(సీఈవో) విద్యార్థులు ప్రతిభ చూపి, బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ దూట శ్రీధర్ తెలిపారు. పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో తైక్వాండో కార్యదర్శి భోగే రాజేశ్, కోచ్ శ్రావణి, పీఈటీలు అల్లూరి వామన్, ఎం రాజశేఖర్, లెక్చరర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో..

కాగజ్‌నగర్, నవంబర్ 5 : మెదక్ జిల్లా చేగుంటలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో (బాలికల విభాగం) కాగజ్‌నగర్ మండలం ఆరేగూడ జడ్పీ సెకండరీ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని రౌతు వర్షిత ప్రతిభ చూపినట్లు హెచ్ఎం పర్శా చంద్రశేఖర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో వర్షిత, తండ్రి రౌతు పురుషోత్తంను ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు బాబురావు, గణపతి, రాందాస్, ఉపాధ్యాయులు రవి, అనిత, లాలాజీ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పరమశివ, నీలిమ, మహేశ్, సుగుణ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

బెల్లంపల్లి, నవంబర్ 20 : రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణంపై కొరఢా ఝుళిపించారు. మున్సిపాలిటీ పరిధి తొమ్మిదో వార్డులోని ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని తహసీల్దార్ జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జేసీబీతో కూల్చివేశారు. సిమెంట్, ఇతర సామగ్రి ఉన్న వాచ్‌మన్ రూంను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఆదేశించారు. బెల్లంపల్లి పరిధిలోని 170 పీపీ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడితే తమకు సమచారం అందించాలని పేర్కొన్నారు.

నిర్దేశిత లక్ష్యాలు అధిగమించాలి

మందమర్రి, నవంబర్ 20 : ఉద్యోగులందరూ అంకితభావంతో పని చేసి నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని సింగరేణి డైరెక్టర్(ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జీ వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. ఏరియా జీఎం జీ దేవేందర్‌తో కలసి బుధవారం మందమర్రి ఏరియాలోని కేకే ఓసీని సందర్శించారు. పని ప్రదేశాలను పరిశీలించడంతో పాటు, ఉత్పత్తి, ఉత్పాదకతపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేకే ఓసీ ప్రాజెక్టు అధికారి మల్లయ్య, మేనేజర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఆస్తుల రక్షణకు కృషి చేయాలి

మందమర్రి, నవంబర్ 20 : సింగరేణి ఆస్తుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సెక్యూరిటీ కార్పొరేట్ జీఎం లక్ష్మీనారాయణ అన్నారు. మందమర్రి ఏరియా పర్యటనకు వచ్చిన ఆయనను జీఎం కార్యాలయంలో బుధవారం జీఎం దేవేందర్ అధికారులతో కలసి సన్మానించారు. కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీవైపీఎం ఆసీఫ్, సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 20 : వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ చూపిన దివ్యాంగులు, వారి సంక్షేమం కోసం కృషి చేసిన, పని చేస్తున్న వివిధ సంస్థల నుంచి రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు-2024 కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారికి రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డును అందించనున్నట్లు పేర్కొన్నారు. 29వ తేదీలోగా హైదరాబాద్‌లోని మలక్‌పేటలో గల దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ-సంచాలకుల కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని, www.wdsc.telangana.gov.inలో దరఖాస్తు పొందవచ్చని వివరించారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్‌దీపక్

బెల్లంపల్లి, నవంబర్ 20 : చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ఉపాధ్యాయులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విధులపై నిర్ల క్ష్యం చేయవద్దని, కార్యాచరణ ప్రకారంగా పాఠాలు బోధించాలని సూచించారు. అనంతరం రడగంబాల బస్తీలో కొనసాగుతున్న సర్వేను ఆర్డీవో హరికృష్ణతో కలిసి పరిశీలించారు.

పత్తి కొనుగోలు కేంద్రం తనిఖీ..

తాండూర్, నవంబర్ 20 : తాండూర్ మండలం రేపల్లెవాడ వద్ద గల శ్రీరామ జిన్నింగ్ మిల్‌లో సీసీఐ ద్వారా నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కొనుగోలు, రవాణా, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాండూర్ తహసీల్ కార్యాలయానికి వెళ్లి, తనిఖీ చేశారు. పలు రికార్డులను చూసి విద్యార్థుల సర్టిఫికెట్లలో జాప్యం జరుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

యువ నాయకుడి వివాహ వేడుకల్లో చిన్నయ్య

తాండూర్, నవంబర్ 20 : తాండూర్ మండల కేంద్రంలోని సురభి గోదాక్షేత్ర గార్డెన్స్‌లో బుధవారం దుగ్యాల హన్మంతరావు-రేఖారాణి దంపతుల కొడుకు, యువ నాయకుడు ప్రదీప్‌రావు-చందన వివాహ వేడుకలకు బెల్లంపల్లి, మంథని మాజీ ఎమ్మెల్యేలు దుర్గం చిన్నయ్య, పుట్ట మధూకర్, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ నిరంజన్‌గుప్తా, జడ్పీ మాజీ చైర్మన్ పురుషోత్తంగౌడ్, మాజీ ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గట్టు సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, చింటు, జాడి పోశం తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

రహదారిపై కూలిన చెట్టు

బెజ్జూర్, నవంబర్ 20 : బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఓ ఆర్టీసీ బస్సు తగిలి అడ్డుగా చెట్టు పడిపోయింది. దీంతో బస్సులు, తదితర వాహనాలతో రాకపోకలకు ఆటంకం కలిగింది. మండల కేంద్రంలో 2 గంటలపాటు ఈ చెట్టును ఏ అధికారీ తొలగించలేదు. దీంతో వాహనదారులు అక్కడే వేయి చూడాల్సి వచ్చింది. కాగజ్‌నగర్ నుంచి పాపాన్‌పేట వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సులో 10 మంది ప్రయాణికులు 2 గంటల పాటు వేచిచూశారు. బెజ్జూర్ పంచాయతీ కార్యదర్శి తుకారాం విషయం తెలుసుకొని కూలీలను తీసుకొచ్చి తొలగించారు.

ప్రధాన రహదారిపై అడ్డుగా పడ్డ చెట్టు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

పఠనా సామర్థ్యం పెంపొందించాలి

కన్నెపల్లి, నవంబర్ 20 : ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో పఠనా సామర్థ్యం పెంపొందించాలని మంచిర్యాల డీఈవో యాదయ్య అన్నారు. రూమ్ టూ రీడ్ ఇండియా ట్రస్ట్ సహకారంతో కన్నెపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాము, కాంప్లెక్స్ హెచ్ఎం రమేశ్, హెచ్ఎం జయకృష్ణ, రూమ్ టూ రీడ్ ఎల్ ఎఫ్ జే సుచరిత, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం కన్నెపల్లిలోని కేజీబీవీని తనిఖీ చేశారు. పదోతరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఆయన వెంట ఎంఈవో రాము, సీఆర్పీలు ఉన్నారు.

దహెగాం, నవంబర్ 20 : దహేగాం మండలం ఇట్యాల జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలతో పాటు, గొర్రెగుట్ట ప్రాథమిక పాఠశాలను డీఈవో యాదయ్య సందర్శించారు. విద్యార్థుల సబ్జెక్టుల నైపుణ్యత, వర్క్ పుస్తకాలను పరిశీలించారు. అలాగే విద్యాబోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సైన్స్ విద్యాధికారి కటుకం మధూకర్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు జోనల్‌స్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలు

నస్పూర్, నవంబర్ 20 : మంచిర్యాల మోడల్ స్కూల్‌లో గురువారం ఎస్‌జీఎఫ్ జోనల్‌స్థాయి బాక్సింగ్(అండర్-14, 17, 19) ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల డీఈవో యాదయ్య, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ ఫణిరాజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు ఉదయం 8 గంటలకు తమ వయసు ధ్రువీకరణ పత్రాలతో రిపోర్టు చేయాలని సూచించారు. వివరాలకు కోచ్ రాజేశ్ 99635 39234 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

పెంచికల్‌పేట్, నవంబర్ 20 : మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. మండలంలోని ఎల్లూరు బొక్కి వాగు ప్రాజెక్టులో బుధవారం స్థానిక నాయకులు, మత్స్య సహకార సంఘం సభ్యులతో కలిసి చేప పిల్లలను వదిలారు. ముందుగా మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులతో కలిసి 34 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఏవో మనీష, ఆర్ఐ సురేశ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, మండలాధ్యక్షుడు మధూకర్, మాజీ ఎంపీటీసీ రాజన్న, నాయకులు గణపురం నగేశ్, వెంకన్న, ప్రభాకర్ గౌడ్, భీమయ్య, నాన్నయ్య, రాజేశ్వర్ పాల్గొన్నారు.

దహెగాం, నవంబర్ 20 : మండల కేంద్రంలో 76 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్ దామెర కవిత, ఎంపీడీవో రాజేందర్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్, బీజేపీ మండలాధ్యక్షుడు ధనుంజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

బెల్లంపల్లి, నవంబర్ 20 : పదో జోనల్‌స్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన కాసిపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులను బుధవారం వన్‌టౌన్, రూరల్ సీఐ దేవయ్య, అప్జలుద్దీన్‌తో కలిసి ఏసీపీ రవికుమార్ అభినందించారు. టూటౌన్ ఎస్ఐ మహేందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రత్నం ప్రదీప్, ప్రిన్సిపాల్ ఊట్ల సంతోష్‌కుమార్, పీడీ హరీశ్, పీఈటీ రాజేందర్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత

కోటపల్లి, నవంబర్ 20 : కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన రెడ్డి రాములు గతేడాది విద